నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
9 ఏప్రిల్ 2025
పేజీలు 8

02.

**విస్పీ ఖరాడీ**

రెండు హెర్క్యులస్ స్తంభాలను ఎక్కువ సేపు నిలబెట్టి భారతీయ అథ్లెట్ విస్పీ ఖరాడీ ప్రపంచ రికార్డు సృష్టించాడు. 2 నిమిషాల 10.75 సెకన్లు రెండు స్తంభాలను పట్టుకుని గిన్నిస్ బుక్‌లో చోటు దక్కించుకున్నాడు. ఈ వీడియోను గిన్నిస్ బుక్ మార్చి 14న పోస్టు చేసింది. స్టీల్ మ్యాన్ ఆఫ్ ఇండియా టైటిల్ గెలుచుకున్న ఖరాడీ ఖాతాలో ఇది 15వ గిన్నిస్ రికార్డు. అమెరికాలోని అంతర్జాతీయ స్పోర్ట్స్ సైన్స్ అకాడమీ గుర్తింపు పొందిన స్పోర్ట్స్ న్యూట్రిషనిస్ట్.

# భారతదేశ ఫారెక్స్ నిల్వలు ఎన్ని బిలియన్లుగా ఉన్నాయి?

## కేంద్ర బడ్జెట్- 2025-26, భారత ఆర్థిక సర్వే 2024-25

పోటీ పరీక్షల ప్రత్యేకం ఎకానమీ

**1. కేంద్ర బడ్జెట్ 2025-26లో వ్యయ తరగతులను వాటికి ప్రతిపాదించిన వ్యయంలో జతపర్చండి?**

| వ్యయ తరగతి | ప్రతిపాదించిన బడ్జెట్ |
|---|---|
| ఎ. రెవెన్యూ వ్యయం | 1. రూ. 39,44,255 కోట్లు |
| బి. మూలధన వ్యయం | 2. రూ. 11,21,090 కోట్లు |
| సి. మొత్తం వ్యయం | 3. రూ. 50,65,345 కోట్లు |
| | 4. రూ. 43,30,409 కోట్లు |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-2, సి-4
3) ఎ-1, బి-3, సి-2
4) ఎ-3, బి-2, సి-1

**2. కింది అంశాలను 2025-26 కేంద్ర బడ్జెట్‌లో వాటిలోని ప్రతి అంశానికి చేసిన ప్రతిపాదిత వ్యయంతో జతపర్చండి?**

| అంశం | ప్రతిపాదిత వ్యయం |
|---|---|
| ఎ. రక్షణ | 1. రూ. 6.81 లక్షల కోట్లు |
| బి. గ్రామీణాభివృద్ధి | 2. రూ. 1.81 లక్షల కోట్లు |
| సి. రైల్వే | 3. రూ. 2.65 లక్షల కోట్లు |
| | 4. రూ. 1.45 లక్షల కోట్లు |

1) ఎ-1, బి-3, సి-4
2) ఎ-1, బి-2, సి-3
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-2, బి-3, సి-4

**3. 2025-26 కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి సరైనవి?**
ఎ. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.45 లక్షల కోట్లు కేటాయించారు
బి. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు
సి. కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి రూ. 6 లక్షలకు పెంపు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) సి

**4. నీతి ఆయోగ్ ఆర్థిక ఆరోగ్య సూచీ- 2025 నివేదికను విడుదల చేసింది. దీనిలో ఏ అంశాలను ప్రామాణికంగా తీసుకున్నారు?**
ఎ. ఖర్చులో నాణ్యత
బి. వనరుల సమీకరణ
సి. ద్రవ్య వివేచన డి. అప్పుల సూచీ
ఇ. రుణాలు భరించే సామర్థ్యం
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, డి, ఇ 4) ఎ, బి, సి, డి, ఇ

**5. నీతి ఆయోగ్ 'ఆర్థిక ఆరోగ్య సూచీ- 2025'లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. 2022-23 ఆర్థిక సంవత్సరానికి నీతి ఆయోగ్ 'ఆర్థిక ఆరోగ్య సూచీ- 2025'లో తెలంగాణ 43.6 మార్కులతో 8వ స్థానంలో నిలిచింది. తెలంగాణ ఆర్థిక ఆరోగ్యం మధ్యస్తంగా ఉంది
బి. ఈ ఆరోగ్య ఆర్థిక సూచీలో 18 ప్రధాన రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకున్నారు
సి. ఈ సూచిక అత్యధికంగా 67.8 పాయింట్ల స్కోరుతో ఒడిశా అగ్రస్థానంలో నిలిచింది
డి. ఈ నివేదికను 2025, జనవరి 24న నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరి, ముఖ్య కార్యనిర్వహణాధికారి బీవీఆర్ సుబ్రమణ్యం, 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా విడుదల చేశారు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) అన్నీ సరైనవే 4) బి, సి, డి

**6. భారత ఆర్థిక సర్వే- 2025 ప్రకారం వ్యవసాయ రంగంలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. 2024 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీలో 16 శాతం వాటా అందిస్తుంది
బి. దేశ జనాభాలో దాదాపు 46.1 శాతం మందికి మద్దతు ఇస్తుంది
సి. 2024 ఖరీఫ్‌లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1647.65 LMTగా అంచనా వేశారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

**7. కింది వాటిలో ఏ రాష్ట్రంలో దాని స్థూల పంట విస్తీర్ణంలో అత్యధిక, అత్యల్ప నీటి పారుదల కవరేజీ కలిగి ఉంది?**
1) పంజాబ్, కేరళ
2) హర్యానా, అసోం
3) తమిళనాడు, అసోం
4) పంజాబ్, జార్ఖండ్

**8. జాతీయ ఆహార భద్రతా చట్టంలో సరికాని అంశం గుర్తించండి?**
ఎ. ఈ చట్టాన్ని 2015లో చేశారు
బి. ఈ చట్టం 81.35 కోట్ల మందికి వర్తిస్తుంది
సి. ఈ చట్టంలో 50 శాతం గ్రామీణ ప్రాంత, 75 శాతం పట్టణ ప్రాంత ప్రజలకు వర్తింపజేస్తారు
1) బి 2) ఎ, బి, సి
3) బి, సి 4) ఎ, బి

**9. 2023-24 గృహ వినియోగ సర్వేకు సంబంధించి కింది వ్యాఖ్యల్లో ఏవి ఒప్పు?**
ఎ. గ్రామీణ సగటు నెలవారీ తలసరి వ్యయం రూ. 4122
బి. పట్టణ సగటు నెలవారీ తలసరి వ్యయం రూ. 6996
సి. పట్టణ, గ్రామీణ నెలవారీ తలసరి వ్యయం అంతరం 84 శాతం (2011-12) నుంచి 70 శాతం (2023-24)కు తగ్గింది
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) ఎ, బి

**10. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో ముఖ్య పథకాలను, వాటికి ప్రతిపాదించిన కేటాయింపులను జతపర్చండి?**

| పథకం | కేటాయింపు (రూ. కోట్లలో) |
|---|---|
| ఎ. పీఎం కిసాన్ యోజన | 1. 63,500 |
| బి. గరీబ్ కల్యాణ్ యోజన | 2. 2,03,000 |
| సి. జల జీవన్ మిషన్ | 3. 67,000 |
| డి. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ | 4. 19,000 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**11. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. 2025-26లో ఈ పథకంలో రూ. 86,000 కోట్లు కేటాయించారు
బి. 2025, ఏప్రిల్ 1 నుంచి అత్యధికంగా రోజుకు హర్యానా రూ. 400 వేతనాలు, అతి తక్కువ రోజుకు అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ రాష్ట్రాలకు రూ. 241 వేతనం లభిస్తుంది
సి. 2025-26 తెలంగాణలో ఒకరోజు వేతనం రూ. 307 లభిస్తుంది
1) పైవన్నీ సరైనవే 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**12. ప్రపంచ అవినీతి సూచీ-2024 (కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్)లో సరైనది?**
ఎ. ఈ సూచికను జర్మనీకి చెందిన ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అనే అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థ రూపొందించింది
బి. ఈ సూచీలో ప్రపంచ దేశాల్లో భారత్ 38 పాయింట్లలో 96వ స్థానంలో నిలిచింది
సి. ఈ సూచీలో ప్రపంచ దేశాల్లో 90 పాయింట్లలో డెన్మార్క్ అగ్రస్థానంలో నిలిచింది
డి. ఈ సూచీలో ప్రపంచ దేశాల్లో చివరిగా అత్యంత అవినీతి దేశంగా 8 పాయింట్లతో దక్షిణ సూడాన్ నిలిచింది
1) పైవన్నీ సరైనవే 2) ఎ, డి
3) బి, సి, డి 4) ఎ, సి, డి



**13. 2024, డిసెంబర్ నాటికి దేశ ఫారెక్స్ నిల్వలు ఎన్ని బిలియన్లుగా ఉన్నాయి?**
1) USD 638.3 2) USD 640.3
3) USD 678.3 4) USD 650.3

**14. 2024లో దేశ వస్తువుల ఎగుమతుల్లో ఏ రంగం అత్యధిక వృద్ధిని సాధించింది?**
1) వస్త్రాలు 2) రసాయనాలు
3) పెట్రోలియం ఉత్పత్తులు
4) ఇంజినీరింగ్ వస్తువులు

**15. భారత ఆర్థిక సర్వే 2024-25 ప్రకారం సేవల రంగం అంశాల్లో సరైనది?**
ఎ. దేశం సేవల ఎగుమతుల్లో 4.3 శాతం వాటాతో ప్రపంచ వ్యాప్తంగా 7వ స్థానంలో ఉంది
బి. దేశ స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో సేవల రంగం వాటా 55 శాతంగా నమోదయ్యింది
సి. దేశ శ్రామిక శక్తిలో దాదాపు 30 శాతం మందికి సేవల రంగం ఉపాధి కల్పిస్తుంది
డి. దేశ సేవల ఎగుమతుల్లో కంప్యూటర్ సేవలు, వ్యాపార సేవలు 70 శాతం వాటా కలిగి ఉన్నాయి
1) పైవన్నీ సరైనవే 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఏదీకాదు

**16. 2024లో మొజాంబిక్, టాంజానియా దేశాల నుంచి భారతదేశం ఏ వ్యవసాయక ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది?**
1) కందిపప్పు 2) కూరగాయలు
3) ఉల్లిగడ్డలు 4) తృణధాన్యాలు

**17. 2024-25 భారత ఆర్థిక సర్వేలోని కింది వాటిలో ఏవి ఒప్పు?**
ఎ. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం 2024లో ప్రపంచ జీడీపీ వృద్ధి 3.2 శాతం
బి. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం 2025లో ప్రపంచ జీడీపీ వృద్ధి 3.3 శాతం
సి. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం 2024 యూఎస్ వృద్ధి 2.8 శాతం
డి. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం 2024 యూరోజోన్ వృద్ధి 3.3 శాతం
1) ఎ, డి 2) బి, డి
3) అన్నీ ఒప్పు 4) అన్నీ తప్పు

**18. 2025-26 కేంద్ర బడ్జెట్‌లోని వివిధ లోటులను, వాటి శాతాలతో జతపర్చండి?**

| లోటు | శాతం |
|---|---|
| ఎ. రెవెన్యూ లోటు | 1. 1.5 |
| బి. ప్రభావిత రెవెన్యూ లోటు | 2. 0.3 |
| సి. కోశ లోటు | 3. 4.4 |
| డి. ప్రాథమిక లోటు | 4. 0.8 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-4, సి-3, డి-2
4) ఎ-2, బి-4, సి-1, డి-3

**19. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో అప్పుల భారం అంశంలో సరైన వ్యాఖ్యాలను గుర్తించండి?**
ఎ. దేశంపై అప్పుల భారం 2026, మార్చి 31 నాటికి రూ. 1,96,78,772.62 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది
బి. 2026, మార్చి 31 నాటికి మొత్తం రుణ భారంలో దేశీయ రుణం రూ. 190,14,182 కోట్లు కాగా, విదేశీ రుణం రూ. 6,63,920 కోట్లు
సి. 2025, మార్చి 31 నాటికి దేశంపై అప్పుల భారం రూ. 181,74,284.36 కోట్లుగా అంచనా వేశారు
డి. 2015, మార్చి 31 నాటికి దేశ రుణం రూ. 62,22,357.55 కోట్లు ఉంది. పదేళ్లలో అప్పుల భారం 192 శాతం పెరిగింది
1) ఎ, బి, సి 2) పైవన్నీ సరైనవే
3) బి, సి, డి 4) ఎ, డి

**20. కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకారం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల్లో వాటాల విక్రయం ద్వారా ఎన్ని కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంగా ప్రతిపాదించింది?**
1) రూ. 51,000 కోట్లు
2) రూ. 47,000 కోట్లు
3) రూ. 50,000 కోట్లు
4) రూ. 55,000 కోట్లు

**21. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో ఎంఎస్‌ఎంఈలో నూతన నిర్వచనంలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి?**
1) సూక్ష్మ పరిశ్రమలో ఉత్పత్తి, సేవల రంగ పరిశ్రమల్లో యంత్ర పరికరాలపై మొత్తం పెట్టుబడి గరిష్ఠంగా రూ. 2.5 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 10 కోట్లకు మించరాదు
2) చిన్న తరహా పరిశ్రమల్లో ఉత్పత్తి, సేవల రంగ పరిశ్రమల్లో యంత్ర పరికరాలపై మొత్తం పెట్టుబడి గరిష్ఠంగా రూ. 25 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 100 కోట్లకు మించరాదు
3) మధ్య తరహా పరిశ్రమల్లో ఉత్పత్తి, సేవల రంగ పరిశ్రమల్లో యంత్ర పరికరాలపై మొత్తం పెట్టుబడి గరిష్ఠంగా రూ. 125 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 500 కోట్లకు మించరాదు
4) పైవన్నీ సరైనవే

**22. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో రూపాయి రాకను వాటి శాతాలతో జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. రుణాలు | 1. 24 శాతం |
| బి. ఆదాయ పన్ను | 2. 22 శాతం |
| సి. జీఎస్‌టీ | 3. 18 శాతం |
| డి. కార్పొరేషన్ పన్ను | 4. 17 శాతం |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**23. 2025-26 కేంద్ర బడ్జెట్ ప్రకారం విద్యుత్ రంగ సంస్కరణలు చేసే రాష్ట్రాలకు జీఎస్‌డీపీలో ఎంత శాతం అదనపు రుణాలు లభిస్తాయి?**
1) 0.1 2) 0.5 3) 1 4) 5

**24. 2026 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధి ఎంత అంచనా వేశారు?**
1) 6.2 నుంచి 6.8 శాతానికి మధ్య
2) 6.4 నుంచి 6.8 శాతానికి మధ్య
3) 6.3 నుంచి 6.8 శాతానికి మధ్య
4) 6.3 నుంచి 7 శాతానికి మధ్య

**25. 2024-25 కేంద్ర ఆర్థిక సర్వే ప్రకారం బ్యాంకింగ్, క్రెడిట్ రంగంలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. బ్యాంకుల క్రెడిట్ టు డిపాజిట్ నిష్పత్తి 2024లో 33 సంవత్సరాల గరిష్ఠ స్థాయి 71.2 శాతానికి చేరుకుంది
బి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో స్థూల నిరర్థక ఆస్తులు 2023లో 7.3 శాతం నుంచి 2024 నాటికి 6.1 శాతానికి తగ్గాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**సమాధానాలు**

1-1, 2-2, 3-1, 4-4,
5-3, 6-4, 7-4, 8-1,
9-3, 10-1, 11-1, 12-1,
13-2, 14-4, 15-1, 16-1,
17-3, 18-1, 19-2, 20-2.
21-4, 22-1, 23-2, 24-3,
25-3

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకానమీ ఫ్యాకల్టీ
హైదరాబాద్
9866709280

